రహితమేకాని సుఖదమే రాజపదవి?

శర్మి: తండ్రీ! ఇట్లు మీరు పులిమిపుచ్చిన నేను మిమ్ము విడుచుదా నవా? ప్రస్తుతము మీ చింతాహేతువేదియో నుడివిన నయ్యది నాచేనయిన నపనయించెద. చెప్పినమీకు నష్టమేమి?

వృష: ఆత్మజా! నీ మూర్ఖపుపట్టుదల వదలవా? వినుము. మే మా కచాధముని యంతమొనర్పఁ జేసిన యత్నంబుల నీవెరుంగుదువు కదా? తత్ఫలంబును గురించియే నేనిపుడు చింతించుచున్నది.

మ॥ అతనిం జంపినదాఁక మాకెవరికావంత్తైన డెందాన ని
ర్వృతి సేకూఁగదటంచు నెంచి యతని న్వేమాఱు చంపించినన్,
మృతసంజీవనిచేత భార్గవుఁడు నెంతే ప్రేమతో నాతనిన్
బ్రతికింపన్, గరణీయముల్ గనక సంతాపింతునో యాత్మజా!

శర్మి: తండ్రీ! మన యాచార్యుండే మన కార్యభంగ మొనర్ప నింకే మి సేయగలము.

వృష: అమ్మాయీ! మా ప్రజ్ఞయంతయు రణరంగమునగాని యాలో చన యందుగాదు. నీవేమయినా యోజించి కర్తవ్యమును నుడు వుము. (నారదునిపాట వినబడును) అడుగో నారదుఁడు వచ్చు చున్నాడు. * గీతము

(వృషపర్వ శర్మిష్ఠలు నారదున కెదురేగి నమస్కరించి యాశీర్వ దింపబడి లోనికి తోడ్తెచ్చి యుచితాసనాసీనుం జేసిన)

నార: వృషపర్వా! నీసుఖలక్షణముల విలోకింప మనోరథసిద్ధి చేకూఱి నట్టులేదే?

వృష: దేవా! మీరు యథార్థముగ నాహృదయాందోళనము గ్రహిం చితిరి.

నార: అంసులకు గారణమేమి? ప్రయత్నలోపమా? అదృష్ట లోపమా?

